612) నారాయణి

ప॥ ఏటివిచారము యెక్కడి యాచారము। మాటున జీవు డింతేసి మాయల బొరలును॥

చ॥ పరగ నూరేండ్లబ్రతుకునకే కా- ।ధర నన్నియును గూర్చి దాచుకొనేది।
పొరసి నానాసుఖభోగాలు చింతించుగాని। పరమునకేపాటిప్రయాస పడడు॥

చ॥ కడుపు నించుకొరకు గామసుఖమునకే కా- ।చెడనువుద్యోగాలు సేయగోరును।
మిడిసి లోకములలెల్ల మెప్పించ నడచుగాని। చిడుముడి హరి మెప్పించే ననలేడు॥

చ॥ సారె సారె జచ్చి చచ్చి జననము వొందేదెల్లా। వూరగలకర్మము లొగి జేయుట।
మేరలేక నరులను మెచ్చగ గొలుచుగాని। కూరిమి శ్రీవేంకటేశు గొలువగలేడు॥